క్లుప్తంగా

విగ్రహాల ఆవిష్కరణకు మంత్రికి ఆహ్వానం



మహబూబాబాద్ రూరల్: మండలంలోని మాధవాపురం గ్రామంలో వచ్చే నెల 11న బీఆర్.అంబేడ్కర్, డాక్టర్ బాబుజగ్జీవన్ రావ్ విగ్రహా ఆవిష్కరణకు హాజరుకావాలని హైద రాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బుధవారం ఎమ్మెల్యే మురళీనాయక్ ఆధ్వర్యం లో గ్రామస్తులు ఆహ్వానపత్రం అందజేశారు. కార్యక్రమంలో మద్ది వెంకటరెడ్డి, లచ్చిరాం నాయక్, తదితరులు ఉన్నారు.

డైరీ ఆవిష్కరణ



మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ టీచర్స్ యూనియన్ 2025 సంవత్సరం డైరీ, క్యాలెండ ర్‌ను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో బుధ వారం డీఈఓ ఏ.రవీందర్‌రెడ్డి ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో తెలంగాణ టీచర్స్ యూనియన్ అధ్యక్షుడు భిక్షంగౌడ్, ప్రధాన కార్యదర్శి బొందిలి వెంకన్న, రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షుడు ప్రసాద్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనాథ్ పాల్గొన్నారు.

ఏఆర్ పీసీకి బంగారు పతకం



మహబూబాబాద్ రూరల్: తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడోత్సవాల్లో మానుకోట జిల్లాకు బం గారు పతకం వచ్చింది. జిల్లా పోలీస్ శాఖ ఏఆర్ విభాగంలో కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న లింగన్న కరీంనగర్ పట్టణంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ పది కిలోమీటర్ల పరుగుపందెంలో లింగన్న పాల్గొని 34 నిమిషాల్లోనే పరుగును పూర్తి చేశాడు. పది కిలోమీటర్ల పరుగు పందెంలో విజేతగా నిలిచి లింగన్న బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా ఏఆర్ కానిస్టేబుల్ లింగన్నను జిల్లా ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్ ప్రత్యేకంగా అభినందించారు.

బాలికలకు మెరుగైన బంగారు భవిష్యత్



మహబూబాబాద్ అర్బన్: గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు మెరుగైన భవిష్యత్, జీవన ప్రమాణాలు సాధికారత లక్ష్యంగా వాయిస్ ఫర్ గర్ల్స్ అనే కార్యక్రమం నిర్వహించామని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి గుగులోతు దేశీరాంనాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో బుధవారం వాయిస్ ఫర్ గర్ల్స్ శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఏజీఎం ఓ డి.రాములు, జీసీడీఓ విజయ, హెచ్‌ఎం పొడుగు నర్సయ్య, హెచ్‌డబ్ల్యూఓ అనిత, శిక్ష ణ పర్యవేక్షురాలు శ్రీనిత్య, ఉపాధ్యాయులు చిట్టిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగ తెగిపడి మహిళకు గాయాలు

గంగారం: విద్యుత్ తీగ తెగిపడడంతో మహి ళకు తీవ్రగాయాలైన సంఘటన గంగారం మం డల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని హాస్టల్‌లోని గుంపులోని అంగన్‌వాడీలో ఉన్న కూతురు, పిల్లలను చూసేందుకు ములుగు జిల్లా రామ న్నగూడానికి చెందిన సారమ్మ బుధవారం వచ్చింది. అక్కడికి రాగానే విద్యుత్ తీగలు తెగిపడడంతో సారమ్మకు తీవ్రగాయాలై అప స్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. వెంటనే సీఆర్ పీఎఫ్ కానిస్టేబుల్ రమేశ్‌కు సీఆర్‌పీ చేయడం తో స్పృహలోకి వచ్చింది. వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రి తరలించారు.

నేటినుంచి కుష్టు సర్వే

నెహ్రూసెంటర్: కుష్టురోగులకు అందించిన సేవలను గానూ నేడు గాంధీ వర్ధంతిని పురస్క రించుకుని నేటి నుంచి ఫిబ్రవరి 13 వరకు జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన దినోత్సవాలను నిర్వహిస్తున్నట్లు లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ విజయ్‌కుమార్ బుధవారం తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ

మహబూబాబాద్ రూరల్: మండలంలోని కం బాలపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తాహ్ పోస్టర్‌ను హెచ్‌ఎం రమేశ్ బాబు బుధవారం ఆవిష్కరించారు. ఫిబ్రవరి 10వ తేదీ వరకు రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తాహ్ జరగనున్నట్లు ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, ఉప్పలయ్య, సోహన్, శ్రీధర్ రెడ్డి, శ్రీనువాస రావు, తిరుపతి తెలిపారు.

కంకర పరిచారు.. తారు మరిచారు

- ఇబ్బందులు పడుతున్న తండా ప్రజలు
- బీటీ రహదారి నిర్మించాలని వేడుకోలు

గార్ల: మండలంలోని కొట్యానాయక్‌తండా పం చాయతీలోని ముత్తితండా గ్రామానికి బీటీ రహదారి నిర్మాణం కోసం కాంట్రాక్టర్ కంకరపోసి తారు వేయ కపోవడంతో కంకర రోడ్డుపై వెళ్తూ గ్రామస్తులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ముత్తితండా గ్రామంలో సుమారు 120ఇళ్లకు గాను 500 జనాభా నివసిస్తున్నారు. 2 ఏళ్ల నుంచి ఈ తండాకు బీటీ రహదారి నిర్మించకపోవడంతో తండావాసులు కం కర రాళ్లపై వెళ్తూ నరకయాతన పడుతున్నారు. గార్ల నుంచి పోచారం గ్రామం వెళ్లే మార్గమధ్యలో లోనికి 2కిలోమీటర్ల దూరంలో ముత్తితండ గ్రామం ఉంది.



కంకర పోసి వదిలేసిన ముత్తితండా రహదారి

గత బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరిప్రియ ఈ తండాకు బీటీ రహదారి నిర్మాణం కోసం రూ.90లక్షలు మం జూరు చేసింది. కాంట్రాక్టర్ మాత్రం రహదారిపై కం కర పోసి తారు వేయకపోవడంతో బీటీ రహదారి నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది. ఇంతలోనే కాం గ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాం ట్రాక్టర్ పత్తాలేకుండా పోయాడు. రహదారి కంకర మయంగా ఉండటంతో కనీసం ఆటోలు సైతం తం డాకు రాకపోవడంతో రైతులు ఎరువుల బస్తాలు బైక్ లపై తెచ్చుకుంటూ నానా తిప్పలు పడుతున్నారు. ఈ గ్రామానికి బీటీ రహదారి లేకపోవడంతో అత్యవ సర వైద్యం అందించే 108 వాహనం సైతం రావడం లేదని, అత్యవసర వైద్యం అందకపాము, తేలుకాటుకు గురై అనేక మంది మరణించారు. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు, పాలకులు స్పందిం చి గ్రామానికి బీటీ రహదారి నిర్మాణం చేపట్టాలని తండావాసులు కోరుతున్నారు.

నైపుణ్యం పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న లక్ష్మణ్‌నాయక్

మహబూబాబాద్ అర్బన్: పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే విద్యార్థుల నైపుణ్యాలు పెంపొందిం చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.లక్ష్మణ్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలో బుధవారం స్కిల్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో అర్థ మెటిక్, రీజనింగ్ నైపుణ్యాలపై శిక్షణను నిర్వహిం చారు. కార్యక్రమంలో టాస్క్ ట్రైనర్ జన్ను రాజేష్, కోఆర్డినేటర్ డాక్టర్ వి. సాంబశివరావు, జూపూడి అనిల్ కుమార్, రామన్న, అధ్యాపకులు శ్రీనివాస్, వినోద్ కుమార్, హాతిరామ్, మసూద్ పాల్గొన్నారు. సైబర్ క్రైం నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సైబర్ క్రైం ఎస్సై బి.కరుణాకర్ అవగాహన కల్పించారు.

విద్యార్థులు కాలాన్ని వృథా చేయొద్దు

పెద్దవంగర: విద్యార్థులు కాలాన్ని వృథా చేయవద్దని లయన్స్‌క్లబ్ ఆఫ్ సేవా తరుణి మండల అధ్యక్షు రాలు మాధవపెద్ది వాణి అన్నారు. బుధవారం మం డలంలోని చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు రూ.10వేల విలువ చేసే స్టడీ చైర్స్‌ను సొంత డబ్బులతో అందజే శారు. అలాగే చిన్నవంగర గ్రామంలోని ప్రాథ మికోన్నత పాఠశాలకు రూ.7వేల గ్రీన్ బోర్డులను రామచంద్రుతండాకు చెందిన ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం చిక్కాల సతీష్ అందజేశారు. కార్యక్రమం లో హెచ్‌ఎం దేవదాస్, మాజీ సర్పంచ్ రామకృష్ణ



స్టడీ చైర్స్ అందజేస్తున్న వాణి

రెడ్డి, సేవా తరుణి సభ్యులు ఉమాదేవి, రజిత, శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృషితోనే గ్రామాభివృద్ధి



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఉప్పలయ్య

మరిపెడ రూరల్: ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ కృ షితోనే గుండెపుడి గ్రామం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సూరబోయిన ఉప్ప లయ్య అన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే దత్తత గ్రామం అయిన గుండెపుడిలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బీసీ కాలనీలో ఉపాధి హామీ పథకం ద్వారా మం జూరు అయిన రూ.10లక్షలతో సీసీ రోడ్డు పనులను ఉప్పలయ్య బుధవారం ప్రారంభించారు. కార్యక్ర మంలో కేముద్రం మార్కెట్ డైరెక్టర్ గద్దం వెంకట్ రెడ్డి, దామోదర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాబు, పెద్ద పుల శ్రీను, రేఖ శ్రీనివాస్, పులుసు మల్లేష్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

‘ఉపాధి హామీ పనుల్లో అవినీతి బాగోతం’

గార్ల: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పను లపై బుధవారం గార్లలో నిర్వహించిన 16 వ విడత సామాజిక తనిఖీ తుది నివేదికలో ఈజీఎస్ సిబ్బం ది, పంచాయతీ కార్యదర్శుల నుంచి రూ.3,53,999 రికవరీ చేయాలని జిల్లా పీడీ మధుసూదన్‌రాజు ఎం పీడీఓ మంగమ్మను ఆదేశించారు. మండలంలో ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై జిల్లా పీడీ అధ్యక్ష తన సామాజిక తనిఖీ సమావేశం జరిగింది. సామా జిక తనిఖీ బృందం పంచాయతీల వారీగా తమ ఆడిట్ నివేదికలను చదువుతుండగా ఈజీఎస్‌లో జరిగిన అవినీతి బయటపడింది. మండలంలో 419 పనులకు గాను కూలీలకు రూ.5,21,47,058



మాట్లాడుతున్న పీడీ మధుసూదన్‌రాజు

చెల్లింపులు జరిగాయని పేర్కొన్నారు. ఈ సమావే శంలో విజిలెన్స్ అధికారి యాకూబ్, ఎస్‌ఆర్పీ నాగ రాజు, అంబుడ్స్‌మెంట్ అధికారి ఆదమ్, ఏపీఓ సజన్‌స్వరూప్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి



మరిపెడలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

మరిపెడ: రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే ప్రతీ ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించాలని సీఐ రాజ్‌కుమార్‌గౌడ్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం పోలీస్ ఆధ్వర్యంలో మరిపెడలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మరిపెడ ఎస్సైలు సతీష్, సం తోష్, సీరో ఎస్సై నాగేష్ పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం

గూడూరు: ప్రజలతో మమేకమవుతూ శాంతి భద్ర తల పరిరక్షణే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తారని సీఐ జి.సూర్యప్రకాష్ అన్నారు. మండల కేంద్రం లోని సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం కొత్తగా బాధ్యతలు చేపట్టిన సీఐ మాట్లాడారు. ప్రజలు పోలీసు వ్యవస్థకు సహకరించాలని కోరారు. కార్య క్రమంలో ఎస్సై గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలపై అవగాహన

మహబూబాబాద్ అర్బన్: రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని జిల్లా రవాణా శాఖ అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు సాయిచరణ్, వెంకట్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో రోడ్డు నియమాలపై అవగాహన కల్పించారు.

పరామర్శ..

గూడూరు: మండలంలోని మచ్చర్ల శివారు రేగడి తండాలో బుధవారం తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బానోతు రవికు మార్ తండ్రి బిచ్యానాయక్ (86) అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెల్సుకున్న మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

తొర్రూరు రూరల్: మండలంలోని గోపాలగిరి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కాంపాటి రామమ్మ బాధిత కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న బుధవారం పరామర్శించారు.

మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలి

కురవి: రైతులందరు వ్యవసాయ మోటార్లకు కెపాసి టర్లు బిగించుకోవాలని మహబూబాబాద్ విద్యుత్ శాఖ డీఈ విజయ్ అన్నారు. బుధవారం సీరోలు సెక్షన్ పరిధిలోని కురవి మండలం సూదనపల్లి గ్రామంలో పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కెపా సిటర్లు బిగించుకోవడం ద్వారా మోటార్లు కాలిపో కుండా ఉంటాయని తెలిపారు. ఎవరైనా రైతులు వ్యవసాయ బావులకు అక్రమంగా విద్యుత్ వాడితే వెంటనే డీడీలు కట్టి సర్వీస్ తీసుకోవాలని సూచిం చారు. అక్రమంగా వాడితే కేసులు పెట్టాల్సి వస్తుం



మాట్లాడుతున్న డీఈ విజయ్

దని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏడీఈ రమేశ్, సీరోలు విద్యుత్ ఏఈ సునీల్‌కుమార్, లైన్‌మన్ వీరన్న, రైతులు పాల్గొన్నారు.

కరెంట్ కోతలతో ఎండిపోతున్న పంట



ఆందోళన చేస్తున్న నాయకులు

బయ్యారం: మండలంలోని కంబాలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో కరెంట్ కోతలను నివారించి పంటలను కాపాడాలని కోరుతూ సబ్‌స్టేషన్ ఆధ్వర్యంలో న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో బుధ వారం ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు మోకాళ్ల మురళీకృష్ణ మాట్లాడుతూ.. వ్యవసాయ విద్యుత్ సరిగా ఇవ్వక పోవటంతో ఏజెన్సీ గ్రామాల్లో సాగు చేసిన మొక్క జొన్న తదితర పంటలు ఎండిపోతున్నాయని, ఇప్ప టికైనా అధికారులు విద్యుత్ సరఫరా తీరును మెరు గుపర్చాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహా, యాకన్న, నాగేశ్వరరావు, నారాయణ, గంగులు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య సినిమాను ఆదరించాలి

- చిత్ర నిర్మాణ జిల్లా కన్వీనర్ డాక్టర్ డోలి సత్యనారాయణ

మహబూబాబాద్: తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని ఆయన జీవిత చరిత్రను బావితరాలకు అందించాలనే ఉద్దే శంతో దొడ్డి కొమురయ్య సినియా షూటింగ్ జరుగు తుందని పూర్వ జేఏసీ జిల్లా కన్వీనర్, చిత్ర నిర్మాణ జిల్లా కన్వీనర్ డాక్టర్ డోలి సత్యనారాయణ అన్నారు. స్థానిక అమరవీరుల స్థూపం వద్ద బుధ వారం దొడ్డి కొమురయ్య సినిమా వాల్‌పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొమురయ్య జీవిత



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

చరిత్రను ప్రతి ఒక్కరూ అధ్యయనం చేయాల న్నారు. కార్యక్రమంలో సినిమా డైరెక్టర్ సేనాపతి, నాయకులు పిల్లి సుధాకర్, గుగ్గిళ్ల పీరయ్య, కోండ్ర ఎల్లయ్య, రాంమూర్తి, హన్మంతు, మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనను విజయవంతం చేయాలి



నాయకులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న పీరయ్య

నెల్లికుదురు: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైద రాబాద్‌లో నిర్వహించే లక్ష డప్పులు, వెయ్యి గొంతు కల ప్రదర్శనను జయప్రదం చేయాలని ఎమ్మా ర్పీఎస్ జాతీయ కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జ్ గుగ్గిళ్ల పీరయ్య మాదిగ కోరారు. బుధవారం స్థానిక విశాం త్రి భవనంలో ఎమ్మార్పీస్ మండల కమిటీని ప్రక టించారు. మండల అధ్యక్షుడిగా తూళ్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా వంగాల ఈశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తూళ్ల చిన వెంకన్న, అధికార ప్రతినిధిగా చంటి, ఉపాధ్యక్షులుగా అశోక్, మురళీ, కిరణ్, హరీశ్, సభ్యులను ఎన్నుకున్నారు.

స్నాక్స్ నిధుల విడుదల

మహబూబాబాద్ అర్బన్: జిల్లాలో పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగ తులకు జరుగుతున్న క్రమంలో స్నాక్స్ నిధులను రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ విడుదల చేసినట్లు డీఈఓ ఏ.రవీందర్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఒక్కొక్క విద్యార్థికి రూ.15చొప్పున మొత్తం 38 రోజులకు రూ. 21,81,390 నిధులు విడుదలయ్యాయని పేర్కొన్నారు. హెచ్‌ఎంలు నిధులతో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

మరిపెడ: మరిపెడ ఆర్టీసీ కార్గో సర్వీస్‌లో దొంగలు అపహరించిన సెల్‌ఫోన్‌ను పోలీసులు బాధితుడికి అప్పగించారు. వివరాలు.. వీకేకే సెల్‌పాయింట్‌కు కార్గో సర్వీస్‌లో పార్సిల్ రావాల్సి ఉండగా బస్టాండ్ లో బిచ్చగాళ్లు ఎత్తికెళ్లినట్లు గుర్తించి వారిని ఖమ్మం లో పట్టుకొని విచారంచి సెల్‌ఫోన్ స్వాధీనం చేసు కున్నట్లు కానిస్టేబుల్ ముజాఫర్ తెలిపారు. ఎస్సై సతీష్ చేతుల మీదుగా బాధితుడు వంగవీటి కిర ణ్‌కు రూ.75వేలు విలువచేసే సెల్‌ఫోన్‌ను అందజే సినట్లు ఆయన తెలిపారు.

పరిష్కారానికి నోచుకోని సమస్యలు

నెల్లికుదురు: ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా ప్రజల సమస్యలు ఒక్కటి కూడా పరిష్కారానికి నోచుకోలేదని సీపీఐ (ఎం ఎల్) న్యూడెమక్రసీ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న అన్నారు. మండలంలోని సొల్లతండా గ్రామ శివారు శనిగకుంటా తండాలో బుధవారం ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని కరప త్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడరాఉ. కార్యక్రమంలో యాకన్న, యుగేంద ర్, మైబు, శ్రీను, లక్ష్మణ్, రాములు, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యకు ప్రాధాన్యం

డోర్నకల్: గిరిజన ప్రాంత ప్రజలు వారి పిల్లలకు చదువు నేర్పించేందుకే ప్రాధాన్యం ఇస్తున్నారని కేరళ రాష్ట్ర ఐజీ జి.లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. స్థానిక మెయిన్ రోడ్డులోని ఆదినాథ్ మందిర్‌ను బుధ వారం సందర్శించిన లక్ష్మణ్‌నాయక్‌ను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్‌చంద్‌జైన్ సన్మానించారు. కార్యక్రమంలో బానోత్ పాండు నాయక్ మాదా శ్రీనివాస్, గుగులోత్ సేట్రామ్, సుశీల్‌కుమార్‌జైన్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఆందోళన

బయ్యారం: పెంకు కార్మికుల సమస్యలను పరిష్క రించాలని కోరుతూ తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం బయ్యారం లో ఆందోళన నిర్వహించారు. అనంతరం తహ సీల్దార్ కార్యాలయంలో వినతిపత్రంను అందజే శారు. కార్యక్రమం రాంసింగ్, మదార్, రాంబాబు, దుర్గాప్రసాద్, లింగయ్య పాల్గొన్నారు.

గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

గూడూరు: ప్రజాయుద్ధ నౌక గద్దర్‌పై కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్య క్షుడు పార్నంది రామయ్య అన్నారు. మండల కేం ద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సామాజిక అధ్య యన వేదిక నాయకులు మోకాళ్ల వెంకన్న, చుంచ బాలయ్య పాల్గొన్నారు.

హక్కులు సాధించుకోవాలి

మరిపెడ రూరల్: ఐక్యంగా హక్కులు సాధించు కోవాలని మండలం కుమ్మరి సంఘం అధ్యక్షుడు అల్వాల ఉపేందర్ అన్నారు. మరిపెడ మండలం గిరిపురం, గుండెపుడి, బావోజిగూడెం, వెంకం పాడు గ్రామాలను కలిపి ఉమ్మడి గ్రామ నూతన కమిటీని బుధవారం సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అల్వాల వెంకన్న ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మల్లయ్య, అశోక్, వెంక టరమణ, విజయకుమార్, శ్రీను, ఎంపికై నట్లు తెలిపారు.

25 నాటుకోళ్ల మృతి

కేసముద్రం: ఒక్కసారిగా 25నాటుకోళ్లు మృత్యు వాత పడిన సంఘటన ఇనుగుర్తి మండల కేంద్రం లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వర్దోలు మహేందర్ నాటుకోళ్లను పెంచుతున్నాడు. క్రమంలో మంగళ వారం 5నాటు కోళ్లు, బుధవారం 20నాటు కోళ్లు మృత్యువాత పడ్డాయి. చుట్టుపక్కల ఏమైనా విష ఆహారం తిన్నాయా, లేక తెగుళ్ల సోకడం ద్వారా మృత్యువాత పడ్డాయా అనే విషయం తెలియ రావడం లేదని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

సత్వరమే చర్య తీసుకోవాలి

దంతాలపల్లి: మండల కేంద్రానికి చెందిన గుడి శాల కృష్ణ దంపతులపై మండల కేంద్రానికి చెం దిన ఓ వ్యక్తి కులం పేరుతో దూషించిన సంఘటన లో సత్వరమే చర్య తీసుకోవాలని ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు సోమారపు లింగయ్య అన్నారు. బుధవారం ఆయన మాట్లాడారు. కార్య క్రమంలో నాయకులు కొత్తపల్లి మధు, యాసా రపు కమలాకర్, పరుశురాములు పాల్గొన్నారు.

కళాశాలకు మొక్కల అందజేత



మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ కళాశాలల అభివృద్ధిలో ప్రజలు ముందుకు వచ్చి భాగస్వా ములు కావాలని ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ పాక్కుల సదానందం అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశా లకు బుధవారం రూ.పదివేల పూల, అలంకరణ మొక్కలను కాంగ్రెస్ యూత్ నాయకుడు ఇస్లావత్ రమేష్ అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు రియాజ్, రవి కిరణ్ , శ్రీనివాస్, శ్రీను, నవీన్, సరిత, భార్గవి, సృజన పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలి

మహబూబాబాద్ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేసిన ఎనిమరేటర్స్‌కు నిధులు విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బానోత్ హరినాయక్ కోరారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో బుధ వారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లా డారు. ఈ సమావేశంలో మండల బాధ్యులు మేకల కుమార్, రాజశేఖర్, ప్రసాద్ పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

కురవి: పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్య మని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్ అన్నారు. బుధవారం కురవి గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ టౌన్ అధ్య క్షుడు ఎస్.రాజేందర్‌కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శరత్, ఆలయ ధర్మకర్తలు బాలగాని నవీన్, గణేష్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

దంతాలపల్లి: మండల కేంద్రంలో అంబేడ్కర్ యూత్ కమిటీని బుధవారం సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడిగా సోమారపు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా మహేందర్, ప్రధాన కార్యదర్శిగా మిదుత పల్లి హరీశ్, సభ్యులను ఎన్నుకున్నారు.

నేడు ఉపాధి హామీ ఓపెన్ ఫోరం

మరిపెడ రూరల్: నేడు గురువారం మరిపెడ మం డల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉపాధి హామీ పథకం ఓపెన్ ఫోరాన్ని నిర్వహిస్తునట్లు ఉపా ధి హామీ ఏపీఓ మంగమ్మ తెలిపారు. అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, కార్యదర్శులు, ఉపాధి కూలీలు హాజరు కావాలని ఆమె కోరారు.

బొడ్రాయి వార్షికోత్సవంపై చర్చ

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలో మూడోసారి జరుగనున్న బొడ్రాయి వార్షికోత్సవ కార్యక్రమంపై బ్రాహ్మణోత్తములు బ్రహ్మశ్రీ తాటి పాముల నర్సింహమూర్తిని బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు కార్యక్రమ ముహూర్తం, పలుఅం శాలపై బుధవారం కలిసి చర్చించారు. ఫిబ్రవరి 12వ తేదీ మాఘ శుద్ధ పౌర్ణమి బుధవారం రోజున బొడ్రాయి వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించేం దుకు ఖరారు చేయగా పూర్తి వివరాలను అధికారి కంగా త్వరలో ప్రకటిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు రమేష్, సుధాకర్, హరిప్రసాద్, నిమ్మల శ్రీనివాస్ పేర్కొన్నారు.

అయోధ్య గ్రామంలో అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం

మహబూబాబాద్ రూరల్: మండలంలోని అయోధ్య గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహ ణ అస్తవ్యస్తంగా మారిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి పర్యవే క్షణ లోపం కారణంగా, జీపీ సిబ్బంది పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేయకపోవటం ద్వారా ఇళ్ల ముందర చెత్త



మూలనపడి ఉన్న జీపీ ట్రాక్టర్



ఇళ్ల ముందర ఉన్న చెత్తకుప్ప

పెరుకుపోతుందని, ఒకవేళ కాల్వల్లో చెత్త తీసినా సరే అక్కడే వదిలేసి వెళ్లడంతో దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి పారిశద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. జీపీ ట్రాక్ట రులో పోయించేందుకు డీజిల్ లేకపోవటం కారణంగా ట్రాక్టరు చెత్త, ముళ్లకంచెలో మూలనపడి ఉంది.